మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఆర్మీ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



రాయిపల్లిలో ఆర్మీ శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**మనూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**
మండలంలో రాయిపల్లి గ్రామంలో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్మీ శిక్షణ కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సందర్శించి పరిశీలించారు. యువతకు శిక్షణ అందిస్తున్న తీరుపై శిక్షణ కేంద్రం నిర్వాహకులను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అడిగితెలుసుకున్నారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. క్రమ శిక్షణతో శిక్షణను పూర్తి చేసుకుంటే తమ జీవితాలు బంగారు మయం కావడం తథ్యమని అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో భవిష్య భారతన సభ్యులు జహంగీర్, మాజీ సైనికులు బస్వరాజన, అసద్, జహీర్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటాం

### -జగదేవ్‌పూర్ ప్రత్యేకాధికారిణి వేదవతి

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో వ్యాపారస్తులు ప్లాస్టిక్‌ను వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని జగదేవ్‌పూర్ ప్రత్యేకాధికారిణి, డిఎల్‌పిఒ వేదవతి హెచ్చరించారు. బుధవారం మండలకేంద్రంతో పాటు దౌలాపూర్ గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా వ్యాపార, వాణిజ్య దుకాణ సముదాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోటళ్ళలో ప్లాస్టిక్ గ్లాసులు వాడవద్దని, దుకాణాలలో ప్లాస్టిక్‌ను విక్రయించవద్దని హెచ్చరించారు. వాణిజ్య వ్యాపారదారులు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకొని గ్రామ పంచాయతీ నుండి వచ్చే చెత్తబండితో వేయాలని సూచించారు. అంతకు ముందు గ్రామపంచాయతీలో మహిళా సమాఖ్య సభ్యులచే, గ్రామ నాయకులు, ప్రజలతో ప్లాస్టిక్ వినియోగంపై, పరిసరాల పరిశుభ్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కవిత, తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బింగి మల్లేశం, గ్రామ కో-ఆప్షన్ సభ్యులు, ఈఓ హరిప్రసాద్, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ మ(ర)రెడ్డి, ఆశ వర్కర్లు, గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



హోటల్ నిర్వాహకురాలికి అవగాహన కల్పిస్తున్న డిఎల్‌పిఓ వేదవతి

## విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని వినతి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**
విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించేలా శాసన సభ సమావేశాల్లో ప్రస్తావించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ వినతి చేశారు. బుధవారం సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కొఠారి కమీషన్ చెబుతున్నా ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు రవి తేజ గౌడ్, వాణి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు వినతి పత్రం అందచేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

# గ్రామాలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలి

### -కొండాపూర్ గ్రామ సభలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**
గ్రామాలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండేలా ఎవరికి వారు తమ వంతు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. బుధవారం జిల్లాలోని ఆయా గ్రామాల్లో స్పెషల్ శానిటేసన్ డ్రైవ్ కార్యాక్రమాలు ప్రారంభం అయ్యాయి. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కొండాపూర్‌లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొని గ్రామంలోని వీధులను అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో కలెక్టర్ గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారం రోజుల పాటు ప్రతి గ్రామంలో కార్యక్రమం నిర్వహిస్తారని, ప్రజలు కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగ ఉంటే ప్రజల ఆరోగ్యాలు వారి ఆదీనంలోనే ఉంటాయని గుర్తు చేశారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. లీకేజిలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయించాలని, గ్రామాలకు నీటి సరఫరా సవ్యంగా సాగేలా చూడాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనార్థలను ప్రజలు గుర్తించి ప్లాస్టిక్ వాడకాన్ని మానుకుని ప్లాస్టిక్ రహిత గ్రామంలో తయారు చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంతకు ముందు కలెక్టర్ గ్రామాన్ని పరిశీలిస్తున్న క్రమంలో గ్రామంలోని వీధుల్లో రోడ్డు పక్కనే చెట్లతో గల పెద్ద బావి ప్రమాదకరంగా ఉందని గుర్తించి బావి పూడ్చివేతకు ప్రతిపాదనలు పంపాలని బాధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి మనోజ్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.





కొండాపూర్ గ్రామ సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



కొండాపూర్ గ్రామ సభకు హాజరైన గ్రామస్థులు

**-గిర్మాపూర్ టీఎస్ వెల్ఫేర్ స్కూల్‌ఉ పరిశీలించిన కలెక్టర్...**
గిర్మాపూర్ గ్రామంలోని బాలుర రెవిడెన్షియల్ పాఠశాలలను బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ విద్యార్థుల చదువులో ఏ విధమైన శ్రద్ధ తీసుకుంటున్నారన్న విషయాలపై ప్రిన్సిపాల్‌ను అడిగితెలుసుకున్నారు. గ్రంథాలయంలోకి వెళ్లి కలెక్టర్ పరిశీలించగా విద్యార్థులు చదువుకుంటుండటాన్ని గమనించిన కలెక్టర్ ఓ విద్యార్థితో చదివించి పరిశీలించారు.

క్రీడా మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొండాపూర్ ఎంపిపి అధ్యఓఉలు మనోజ్‌రెడ్డి, డిఎల్‌పిఓ సతీస్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## చదువుకుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు : ఏసిపి రమేష్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసిపి రమేష్

**ములుగు, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):**
చదువుకుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని గజ్వేల్ ఏసిపి ఎం.రమేష్ అన్నారు. ములుగు మండల పరిధిలోని సింగన్నగూడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాలపై, గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసిపి రమేష్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థినీ, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, సోషల్ మీడియా, ఈవ్‌టీజింగ్, మైనర్ డ్రైవింగ్, సైబర్ సెక్యూరిటీ, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల, పిల్లల రక్షణ చట్టాల గురించి, మహిళలను వరకట్నం, శారీరకంగా, మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్‌లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించినట్లు తెలిపారు.

**అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి**
విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్టపడి చదువుకోవాలని, అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థినిలను ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్ళేటప్పుడు అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ 100కు లేదా షీటీమ్ సిద్దిపేట వాట్సాప్ నెం.8712667434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ నెం.9494 639498, మహిళా పోలీస్‌స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్‌చేసి సమాచారం అందించాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరస్తులు పంపే ఏ లింకులు కూడా ఓపెన్ చేయవద్దని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ సెంటర్‌కు ఫోన్‌చేసి తెలపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ అబ్దుల్ రహీం, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్ళు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్ళు మహేష్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

### -గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం
### -ఎంపిపి స్వరూప నరేందర్‌రెడ్డి

**వెల్దుర్తి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:**
గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి ప్రజలు తీసుకురావాలని, అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని స్థానిక ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ తులసీరామ్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం అధికారులు తమ నివేదికలను చదవి వినిపించారు. హల్దీవాగుపై నాలుగు చెక్ డ్యామ్‌లు నూతనంగా నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అలాగే హల్దీవాగు కుడి, ఎడమ కాలువల మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులు సమర్పిస్తామన్నారు. ఈ నెల 25వ తేదీ వరకు హల్దీ వాగులోకి గోదావరి జలాలు చేరుతాయని ఇరిగేసన్ డీఈ రాజేందర్ తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం విద్యుత్ సిబ్బంది ప్రతి ఇంటికీ రావడం జరుగుతుందని, వారికి యజమాని యొక్క రేషన్, ఆధార్‌కార్డు, సెల్ నెంబర్లు అందజేసి సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు కోరారు. వెల్దుర్తి మండలానికి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో విద్యార్థులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. వెల్దుర్తి నుండి నర్సాపూర్‌కు ఎన్ని బస్సులు నడుస్తున్నాయని, ఏ సమయానికి వస్తున్నాయో లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని నర్సాపూర్ ఆర్టీసీ ఏడీసీ మధుసూదన్‌రెడ్డి సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారా, లేదా అని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవికి ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో విఠ్లేశ్వర్, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.





సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి

# చెరుకు రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి

### -ట్రైడెంట్ ఉద్యోగుల వేతనాలు అందించాలి
### -కర్మాగారాన్ని నడపాలి
### -జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటీ/జహీరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**
జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగార యాజమాన్యం వెంటనే రైతులకు అందించాల్సిన చెరుకు బకాయి బిల్లులను, కర్మాగారం కార్మికులు చెల్లించాల్సిన వేతనాలను ఈ నెలాఖరులోగా అందచేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కర్మాగార యాజమాన్యాన్ని ఆదేశించారు. బుధవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి, కర్మాగార యాజామన్యం, నిజాం షుగర్స్ రవైవల్ కమిటి సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, రైతు ప్రతినిధులు, కంపెనీ ఉద్యోగ సంఘం ప్రతినిధులు ఆర్‌డిఓ, చక్కర శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరుకు రైతులకు ఎలాంటి నష్ట వాటిల్లినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రెవిన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కంపెనీని వేలం వేయడానికి ప్రకటిచినప్పటికి కంపెనీ యాజమాన్యం రైతులకు, ఉద్యోగులకు అందించాల్సిన బిల్లులు, వేతనాలు ఇవ్వకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్మాగారాన్ని కచ్చితంగా నడపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. యాజమాన్య జాప్యం చేస్తే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతులు, ఉద్యోగుల ఆధైర్య పడాల్సిన పనిలేదని కలెక్టర్ భరోసా కల్పించారు. కార్యక్రమంలో కర్మాగార యాజమాన్యం డాక్టరన రామ్‌నాథ్, డిఆర్‌ఓ నగేష్, ఆర్‌డిఓ వెంకారెడ్డి, డిఎస్‌పి, చక్కక శాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ పాల్గొన్నారు.



సంగారెడ్డిలో చెరుకు రైతుల సమస్యలపై చర్చిస్న్ను జిల్లా కలెక్టర్

## హత్నూర గురుకుల కళాశాలలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారులు

**హత్నూర ఫిబ్రవరి 7: ప్రభాతవార్త:**
హత్నూరలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల(పాఠశాల)ను బుదవారం రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం అకస్మీక తనిఖీలు నిర్వహించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సి.ఐ. ఆధ్వర్యంలోని అధికారుల బృందం గురుకుల కళాశాలలోని రికార్డులను,కీరిజిస్టర్,స్టాక్‌ను పరిశీలించారు. విధ్యార్థుల హజరు రిజిస్టర్‌ను, దానికి సంబందించిన విద్యార్థుల హజరనమోదును పరిశీలించారు. విధ్యార్థులకు అందిస్తున్న భోజనసదుపాయాలను,పాఠశాల గదులను, పారిశుద్యంను పరిశీలించారు. పలువురు విధ్యార్థులతో ఈసందర్భంగా అధికారులు మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలను తెలుసుకున్నారు. ఇక్కడ పరిశీలనలో వచ్చిన విషయాలను నివేదికను, పై అధికారులకు అందిస్తామని సి.ఐ.అన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి అదేశాల మేరకు అకస్మీక తనిఖీలు నిర్వహించామని సి.ఐ.తెలిపారు.

## అందరి సహకారంతో మండల అభివృద్ధి

### -ఎంపిపి ప్రియాంక గుండారెడ్డి

**సంగారెడ్డి ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**
అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షురాలు ప్రియాంక గుండారెడ్డి అన్నారు. బుధవారం ఎంపిపి అధ్యక్షతన జరిగిన మండల సభలో అధికారులు తమ ప్రగతి నివేదకను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పంచాయితీ ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమ్యలు లేకుండా అధికారులు చూడాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మోహన్ మురళి, ఎంపిడిఓ మహేష్, తహసీల్దార్ హసీనా, ఎంపిపి ఉపాధ్యక్షులు హసీనా బేగం, ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆటో దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు



రికవరీ చేసిన ఆటోలు, నిందితుడిని చూపుతున్న పోలీసులు

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:**
మెదక్ పట్టణంలో గత కొద్ది రోజులుగా ఆటో దొంగతనాలు చేస్తున్న హవేలిఘనపూర్ మండలం మదుల్వాయి గ్రామానికి చెందిన గజ్జల భిక్షపతి అలియాస్ నవీన్ అనే వ్యక్తిని బుధవారం ఉదయం పట్టుకోవడం జరిగిందని మెదక్ పట్టణ సీఐ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన వివరాలు వెల్లడించారు. మెదక్ పట్టణంలోని వెల్‌కమ్ బోర్డు దగ్గర వాహనల తనిఖీలు చేస్తుండగా నవీన్ ఆటో నడుపుకుంటూ వస్తుండగా ఆ ఆటోను పోలీసులు ఆపి వాహనానికి సంబంధించిన పత్రాలు చూపించమని అడగగా ఎలాంటి పత్రాలు చూపించకుండా పోలీసులను చూసి పారిపోతుండగా వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు చేసిన నేరాలను కొప్పుదున్నాడని తెలిపారు. మెదక్ పట్టణంలో మూడు ఆటోలు, గుమ్మడిదల పోలీసన స్టేషన్ పరిధిలో ఒక ఆటోను దొంగతనం చేయగా అతడి నుండి ఆటోలు రికవరీ చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. ఆటోలు పట్టుకోవడానికి సహకరించిన సిబ్బంది క్రైమ్ కానిస్టేబుల్ రాము, దుర్గారెడ్డిలను సీఐ దిలీప్ కుమార్ అభినందించారు. దొంగతనాలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చెట్టును ఢీకొట్టిన ఆర్టీసి బస్సు..పలువురికి తీవ్ర గాయాలు

**పటాన్‌చెరు,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**
ఆర్టీసీ బస్సు చెట్టుకి ఢీ కోనడంతో ముగ్గురి పరిస్థితి విషమం కాగా, పలువురు ప్రయాణికులు గాయపడిన సంఘటన సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిదిలో చోటు చేసుకుంది. మెదక్ జిల్లా నర్సాపూర్ డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు నర్సాపూర్ నుండి పటాన్‌చెరు వెళ్తున్న క్రమంలో జిన్నారం మండలం రాలకత్వ గ్రామంలో ఒక్కసారిగా చెట్టుకు ఢీ కోట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 30 మందికి పైగా ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. కాగా బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంగా బస్సును నడపడం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అతని పై కేసు నమోదు చేసుకోని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.



చెట్టును ఢీ కోట్టిన ఆర్టీసీ బస్సు దృశ్యం

## సమ్మక్క జాతరలో ప్లాస్టిక్‌ను వినియోగించి పర్యావరణాన్ని దెబ్బతీయవద్దు

### -అదనపు పాలనాధికారి గరిమా అగర్వాల్

**హుస్నాబాద్,ఫిబ్రవరి7.ప్రభాతవార్త**
అత్యంత ప్రతిష్టామ్మకమైప మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులు ఎట్టి పరిస్తితితోనూ అక్కడి వాతావరణాన్ని దెబ్బతీయకుండా ఉండేలా సహకరించాలని ఇందుకు స్టీల్ పళ్ళెలను వినియోగించలని జిల్లా అదనపు పాలనాధికారి గరిమా అగర్వాల్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం మేడారం జాతరకు వెళ్తున్న క్రమంలో హుస్నాబాద్ మండలంలోని నాగారం, మహ్మదాపూర్ గ్రామల నుండి వెళుతూ అక్కడి పాఠశాలను సందర్శించి అక్కడ చిన్నారులకు గణిత పాఠాలను చెప్పారు.అనతంరం ఈ గ్రామాల్లోని నర్సరీలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు.అలాగే పారిశుద్ధ్య కార్యక్రమాల్లో గురించి వివరించారు



మేడారం సమ్మక్క జాతరలో పర్యావరణం కాడుకునేందుకు ప్లాస్టిక్‌ను వినియోగించవదని సూచిస్తున్న గరిమా అగర్వాల్



మాట్లాడుతున్న జిల్లా ఉపాధి కల్పనాధికారి వందన

## ఎంప్లాయిమెంట్ కార్డు తీసుకుంటేనే నిరుద్యోగుల లెక్క పక్కా!

### జిల్లా ఉపాధి కల్పనాధికారి వందన

**జోగిపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** నిరుద్యోగత యువత ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఎంప్లాయ్‌మెంట్ కార్డు తీసుకోవాలని, అపుడే రాష్ట్రవ్యాప్తంగా జాబ్‌చార్ట్‌ను నిక్కచ్చిగా సిద్ధం చేయవచ్చని జిల్లా ఉపాధికల్పనా అధికారి వందన పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధి మరియు శిక్షణ డైరెక్టరేట్, సంకల్ప్ స్కిల్ డెవలప్‌మెంట్, ఏపి ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జోగిపేటలోని అవుసలి సంఘంలో నిర్వహించిన ఒకరోజు వర్క్‌షాప్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీకి ఎంతమంది నిరుద్యోగులు ఉన్నారనే వివరాలు తెలియాలంటే పదవ తరగతి, ఆపైన చదువుకున్న ప్రతిఒక్కరూ ఎంప్లాయ్‌మెంట్ కార్డును తీసుకోవాలని సూచించారు. ఆ జాబితా ప్రకారం యువతకు స్వయం ఉపాధికోసం ఎలాంటి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అందిస్తే బాగుంటుందనే నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రస్తుత పిఎం సంకల్ప్ కింద నిరుద్యోగ యువతీయువకులకు రుణాలు అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఏపిసిసి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దుర్గారెడ్డి, ట్రైనర్‌లు రాములరాయులు, బిక్షపతి, తొంభైమంది యువతీ యువకులు పాల్గొన్నారు. వీరందరికీ సర్టిఫికెట్లతోపాటు కిట్లు అందచేశారు.

## డబ్బు అహంకారంతోనే మైనంపల్లి దండయాత్ర

### -గజ్వేల్ ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** డబ్బులు ఉన్నాయనే అహంకారంతో గూండాయిజాన్ని అడ్డుపెట్టుకొని నిన్న సిద్దిపేట మీదకు మైనంపల్లి దండయాత్రకు వచ్చాడని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రజల విశ్వాసం పొందితేనే నాయకులుగా నిలబడగలుగుతారు కానీ ఇలా విద్వేషాన్ని నింపుకొని దండయాత్ర చేస్తే ప్రజలు సహించరని అన్నారు. మైనంపల్లి హన్మంతరావు పనితనానికి, గూండాయిజానికి మల్కాజిగిరి ప్రజలే ఓడించి బుద్ధి చెప్పారని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కూడా సమైక్యవాదాన్ని సమర్థించి ఉద్యమకారుల మీద దాడులు చేసిన చరిత్రను సిద్దిపేట జిల్లా ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ఒకనాడు పదవి కోసం తనకంటే చిన్నవాడైన కెటిఆర్ కాళ్ళు మొక్కిన మైనంపల్లి నేడు కెసిఆర్ మీద, వారి కుటుంబసభ్యుల మీద నోటికి వచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. అనునిత్యం ప్రజలతో మమేకమై నిజాయతీగా పార్టీని, ప్రజలను నమ్ముకొని పనిచేసే హరీష్‌రావు లాంటి ప్రజానాయకునితో దమ్ముంటే ప్రజా సేవలో పోటీ పడాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు అందజేత

**గజ్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని గజ్వేల్‌తో పాటు అహ్మదీపూర్, చేబర్తి, మజీద్‌పల్లి, బూర్గుపల్లి గ్రామాల పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు కావాల్సిన పుస్తకాలు, ఫర్నీచర్‌ను గజ్వేల్ పట్టణానికి చెందిన టివైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా టివైఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు టివై. రాజు మాట్లాడుతూ గజ్వేల్ పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి అనేక గ్రంథాలయాలు స్థాపించుటకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి అను కుంటే టివైఆర్ ఫౌండేషన్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టివైఆర్ లైబ్రరీ వైస్‌చైర్మన్ కె.విజయలక్ష్మి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు, కో-ఆర్డినేటర్ ఎలిగేటి అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లిటిల్ స్టార్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**సంగారెడ్డి మున్సి పాలిటి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** కంగ్టి మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న లిటిల్‌స్టార్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లుకు ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కంగ్టిలో కొనసాగుతున్న పాఠశాల ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతు కొనసాగిస్తున్నారని వాపోయారు. రోడ్డు పక్కనఉన్న కమర్షియల్ భవనంలో పాఠశాలను నడుపుతున్నారని, విద్యార్థులు ఆడుకునేందుకు అవకాశాలు లేవని వాపోయారు. పాఠశాలకు మైదానం లేకుండా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన సాగుతోందని, ఫలితంగా విద్యార్థులు భవిష్యత్తు నాశనం అవుతుందని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు రవి కిరణ్‌గౌడ్, వాణి ఉన్నారు.

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు

**నర్సా పూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** గ్రామాల్లోని సర్పంచ్‌ల కు పదవీ కాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు వివిధ ప్రభుత్వ శాఖ లకు చెందిన అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించిందని ఎంపిడివో మార్టిన్ లూథర్, ఎంపివో వైద్య శ్రీనివాస్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సా పూర్ మండడంలోని 34 గ్రామ పంచాయతీలకు గాను 34 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు ఈమేరకు మండల పరిధిలోని రుస్తుంపేట, బ్రాహ్మణపల్లి గ్రామాలకు మండల తహశీల్దార్ కమలాద్రి, కాగజ్ మద్దూర్, చిప్పల్‌తుర్తి గ్రామాలకు ఇరిగేషన్ ఏఈ మణిభూషన్, చిన్నచింతకుంట గ్రామానికి ఏడిఏ సంధ్యారాణి, రెడ్డిపల్లికి మంజీరా భగీరథ గ్రిడ్ డిఈ ప్రవీణ్‌కుమార్, పెద్దచింతకుంటకు డాక్టర్ సౌమిత్, తుజాల్‌పూర్ కు సిడిపిఓ హేమాబార్గవి, నత్నాయపల్లికి ఏవో అనిల్‌కుమార్, రాంచంద్రాపూర్, నారాయణాపూర్ గ్రామాలకు సూపరిండెంట్ రామ్ మనోహర్, మూసాపేట, ఆవంచ గ్రామాలకు మిషన్ భగీరథ డిఈ కిషన్, లింగాపూర్, మంతూరుకు ఏడిఏ సంధ్యారాణి, నాగులపల్లికి మిషన్ బగీరథ ఏఈ లక్ష్మీప్రసాద్, ఖాజీ పేటకు డాక్టర్ సౌమిత్, మహ్మదాబాద్ కు సిడిపివో హేమాబార్గవి, తుల్జారాంపేటకు ఏవో అనిల్‌కుమార్, ఎర్రకుంట తండాకు ఏఈ మహేశ్, జక్కపల్లికి డిప్యూటీ తహశీల్దార్ ఆదర్శ్‌కుమార్, ఇబ్రాహీంబాద్, అహ్మద్ నగర్ గ్రామాలకు ఇరిగేషన్ డిఈ బుజ్జిబాబు, ఎల్లాపూర్, అచ్చంపేట గ్రామాలకు ఎంపివో వైద్య శ్రీనివాస్, ఆద్మాపూర్‌కు ఏఈ మహేశ్, గొల్లపల్లి, ఎల్లారెడ్డిగుడా తండాకు పిఆర్ ఏఈ స్వామిదాస్, గూడెంగడ్డకు డిప్యూటీ తహశీల్దార్ ఆదర్శ్‌కుమార్, పిల్లిగుంట్ల తండాకు ఏఈ రాజ్ కుమార్, మాధాపూర్‌కు ఆర్ఐ ఫైజల్, సీతారాంపూర్‌నకు చంద్రవేణి, రంజా తండాకు బిఏఎస్ స్వప్న, తిర్మలాపూర్ గ్రామాలకు ఏవో అనిల్‌కుమార్ లను నియమించినట్లు ఎంపిడివో మార్టిన్ లూథర్, ఎంపివో వైద్య శ్రీనివాస్ లు వెల్లడించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**

మండల పరిధి జంగారాయిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలను బోధించారు. జిల్లా, మండల విద్యాధికారులుగా కిషోర్, సురేఖ, ప్రధానోపాధ్యాయులుగా అపర్ణ, నవనీత, చిట్టి, రాజేశ్వరి, అంబిక, మమ, సత్విక్, చందు, ఉదయ్ కిరణ్‌లు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు రమేష్ చారి బహుమతులను అందించారు.



జంగరాయిలో స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

# సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

### కాంగ్రెస్ నాయకులు

**నర్సా పూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకునేదిలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. బుధవారం రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా కాం గ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్‌నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆవుల రాజిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ (ఫ్లెక్సి)ని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి అనుచిత వాఖ్యలు చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇటువంటి వాఖ్యలు చేస్తే ఊరు కునేది లేదన్నారు. మీడియాలో వచ్చిన వార్తలను సుమోటాగా తీసుకుని నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాల్క సుమన్ వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.



బాల్క సుమన్ ఫ్లెక్సిని దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు తదితరులు

ఈ కార్యక్రమంలో టిపిసిసినాయకురాలు సహాసినిరెడ్డి, శేషసాయిరెడ్డి, సుధీర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎంపిపి జ్యోతిసురేశ్‌నాయక్, మాజీ జడ్పిటీసీ శ్రీనివాస్ గుప్త, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మండల అధ్యక్షుడు మల్లేషం, నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ రశీద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, శివ్వంపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహాచారి, నాయకులు మల్లేష్‌యాదవ్, శ్రీశైలంయాదవ్, కొడిపల్లి ఎన్ఎస్ యుఐ మండలఅధ్యక్షులు నవీన్‌యాదవ్, నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవులకు అండగా ఉండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి.

**చేవెళ్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కష్టజీవులకు అండగా ఉండే పార్టీ భారత కమ్యూ నిస్టు పార్టీ ఒక్కటేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి అన్నారు. మండలంలోని కందవాడ గ్రామంలో గ్రామశాఖ కార్యదర్శి కె.బల్వంత్‌రెడ్డి అధ్య క్షతన ఘనంగా సిపిఐ జెండాను ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి హాజరై సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కష్టజీవులకు అండగా ఉండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని పేర్కొన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చాక పేదరికం నిరుద్యోగం పెరిగిపోయిందని పేదలను దోచుకుని పెద్దలకు పెడుతూ దేశాన్ని అప్పుల ఊబిలో దించాడని రోజురోజుకు ప్రజల కొను గోలు శక్తి తగ్గిపోతుందని భవిష్యత్తులో మోడీకి తప్పకుండా ప్రజలు బుద్ది చెబు తారని రాష్ట్రంలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని కెసిఆర్ లక్షల కోట్ల ప్రజాధనం వృధా చేశాడనన్నారు. గ్రామ గ్రామాన సిపిఐ పార్టీ జెండాను ఎగురవేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా గ్రామశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా ఎలిషా, సహాయ కార్యదర్శిగా రాయిని యాదమ్మ, బీరప్ప, సత్తయ్య, బాలరాజు, సభ్యులుగా లతా, రాములమ్మ, యాదయ్య, రామచంద్రయ్య, వినోద్, గోపాల్, మల్లేష్, బుచ్చయ్య, భాగ్యమ్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి.మక్బుల్, సీనియర్ నాయకుడు షౌరీలు, మండల మహిళా సంఘం అధ్యక్షులు మంజుల, వెంకటమ్మ, లలిత, సుగుణమ్మ పాల్గొన్నారు.

## మాత రమాభాయి అంబేద్కర్ చేసిన త్యాగాలు చిరస్మరణీయం

### ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**చేవెళ్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మాత రమాభాయి అంబేద్కర్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మహేష్ కొనియాడారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ అధ్యక్షతన మాన రమాభాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలు చేవెళ్ల అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పెద్ద పెద్ద చదువులు చదవడానికి ముఖ్య కారణం మాతా రమాభాయి అంబేద్కర్ అని అన్నారు. పేద పిసికి పిడకలు కొట్టి తన భర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చదువుల కోసం డబ్బులు పంపించిందని కొనియాడారు. కటిక పేదరికం అనుభవిస్తూనే తన కడుపులో పిల్లల్ని పోగొట్టుకున్న తన జాతి బిడ్డల ప్రయోజనాల కోసం సర్వం త్యాగం చేసిందన్నారు. తన భర్త అంబేద్కర్ ఈ సమాజంలో ఉన్న అంటరానితనం కుల వివక్షత సమసమాజ నిర్మాణ పోరాటంలో ఏనాడు అడ్డు తగలకుండా తన భర్తకు ప్రోత్సహంగా ఉండి జాతి ప్రయోజనాల కోసం తన బిడ్డలను త్యాగం చేసిన త్యాగధనరాలు మాత రమాభాయి అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జిల్లా కోశాధికారి వినోద్, ప్రవీణ్, గణేష్, నవాబ్, చేవెళ్ల మండల అధ్యక్షులు శ్రీనివాస్, చేవెళ్ల మండల యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, షాబాద్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, శంకర్‌పల్లి మండల అధ్యక్ష లు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇప్పించండి

**ఆదిభట్ల ఫిబ్రవరి7, ప్రభాతవార్త :** భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ సీని యర్ నాయకుడు చంద్రశేఖర్ గౌడ్ భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు మాధుయాష్కి గౌడ్, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్‌లను కలిసి వినతిపత్రాలను అందజేశారు. శాసనసభ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే టికెట్ ఆశించిన అనివారనయ కారణాలవల్ల తనకు టికెట్ రాలేదని ఇప్పుడు భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని ఇస్తే ఎంపిగా గెలిచి సోనియా గాంధీకి గిఫ్ట్‌గా ఇస్తానని భట్టి విక్రమార్కకు తెలియజేశారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ..తను ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ పార్టీకి వెన్నంటూఉంటూ కార్యకర్తలను నాయకులకు దిశానిర్ధేశం చేసుకుంటూ వస్తున్నానని తన సేవలను గుర్తించి పార్లీమెంట్ సీట్ ఇవ్వాలని కోరారు.

## పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను ప్రత్యేక అధికారి శిరిష బుదవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గల మౌళిక వసతుల కల్పన గురించి ప్రధానోపాధ్యాయుడు తులసికృష్ణ వివరించారు. విద్యార్థులకు కావాల్సిన మూత్రశాలలు, మరుగుదోడ్లు, వంటగది ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఆమే తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యా యులు విద్యార్థులకు మంచి విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శేఖర్‌గౌడ్, పంచాయితీ కార్యదర్శి శ్రీరాములు, అంగన్‌వాడి కార్యకర్త రాములమ్మ, నర్సమ్మ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడవెల్లి ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలి

**మేడ్చల్, ఫిబ్రవరి 7. ప్రభాతవార్త :**

గౌడవెల్లి గ్రామ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు గాను ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసిన అనంతరమే గ్రామంలోని రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ గ్రామ ప్రత్యేక అధికారి శైలజకు మాజీ ఎంపిపి పద్మాజగన్‌రెడ్డి, నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. మేడ్చల్ మంలతడలంలోని గౌడవెల్లి గ్రామ రైల్వే స్టేషన్ పక్కన ఉన్న రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడానికి రెండు రోజుల క్రితం గేటును మూసి వేశారు. ఈ విషయమై ప్రత్యేక అధికారికి విన్నవిస్తూ గేటు మూసి వేయడంతో గౌడవెల్లి గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, గ్రామ సమీపంలో రైల్వే లైన్ వద్ద ఆగిపోయి ఉన్న ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును పూర్తి చేసే వరకు ఈ రైల్వే గేటును మూసివేయకుండా చూడాలని కోరారు. మాజీ సర్పం చ్ జగన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రాజు, భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### మండలానికి రూ 2.85 కోట్లు నిధులు : ఎంపీపీ

**బంట్వారం, ఫిబ్రవరి 07 (ప్రభాతవార్త) :** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని ఎంపీపీ ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నూ తనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 2.85 కోట్ల నిదులను సిసి రోడ్ల నిర్మాణం కొరకు మంజూరు చేయ డం హర్షింమదగ్గ విషయమన్నారు. ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. తాజాగా నియోజకవర్గానికి కోట్లాదినిధులు తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు దక్కిందన్నారు. అయితే బంట్వారం మండలానికి రూ 2.85 కోట్ల నిధుల ం మంజూరు చేయడం ఆయన పరిపాలన దక్షతకు నిదర్శనం అన్నారు. గ్రామాల వారీగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం రూ.2.85 కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో బొపునారం రూ. 40 లక్షలు, రూ. 60 లక్షలు, బస్వాపూర్ రూ. 25 లక్షలు, రొంపల్లి రూ. 30 లక్షలు, సల్బత్తాపూర్ రూ.20 లక్షలు, నాగ్వవరం రూ.5.00 లక్షలు, సుల్తా న్‌పూర్ రూ. 10 లక్షలు, మాల సోమవారం రూ. 25 లక్షలు, యాచారం రూ. 10 లక్షలు, తొర్మా మిడి రూ.40 లక్షలు, మంగ్రాస్‌పల్లి రూ.10 లక్షలు, మద్వాపూర్ రూ.10 లక్షలు నిధులన ం మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలో ఈ ప నుల ం పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీపీ చెప్పారు.

## బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలి

**ధారూర్, పిబ్రవరి 7 ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్‌రెడిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి ధారూర్‌సర్కిల్ ఇన్స్పె క్టర్ రామకృష్ణకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడిక్కి బాల్క సుమ న్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో గుణపాఠం చెప్పా లని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షుడు ముజఫర్ నాయకులు బాబాఖాన్ మాన్సింగ్ యూనుస్ యాదగిరి బల వంత్‌రెడ్డి అశోక్ షబ్బీర్ రాజేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం అమలుతీరును క్షేత్రస్థాయిలో పరిశీలన

**ధారూర్, పిబ్రవరి7 ప్రభాతవార్త :** గృహజ్యోతి పథకం అమలుతీరును క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా మండల కేంద్రంలో సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎలా చేస్తున్నారని అంశాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు తప్పనిసరగా రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఫోన్ నెంబర్ వారికి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫైనాన్స్ సుధామధురి ఎస్ఈ జయరాజు ఎస్ఏవో శ్రీనివాస్ నాయక్ ఏవో శ్రీనివాస్‌రెడ్డి ఏడీ ఈసత్యనారాయణరెడ్డి ఏఈ వేణుగోపాల్ రెడ్డి, ఏఏవో లక్ష్యయ్య తదిత రులు పాల్గొన్నారు.

## కరాటేలో సత్తా చాటిన పిల్లలు

**ఆదిభట్ల ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**

జాతీయస్థాయిలో నిర్వహించిన కరాటే పోటీల్లో ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన పిల్లలు మెడల్స్ సాధించారు. కర్ణాటకలోని చిత్రదుర్గా జిల్లాలో బ్రైట్ స్టార్ కరాటే, విక్టరీ షాట్ కాన్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం సంబంధించిన పిల్లలు మెడల్స్ సాధించడం ఎంతో ఆనందకరమైన విషయం ఈ కరాటే పోటీల్లో బొంగులూరు నలంద స్కూల్‌కు చెందిన అక్షిత, జ్యోత్స్న, శ్రీనిత్ కుమార్ మెడల్స్ సాధిం చారు. వీరితో పాటు ఇబ్రహీంపట్నంకి చెందిన సాత్విక్ ప్రియాంక మెడల్స్ సాధించడం విశేషం, ఈ సందర్భంగా పిల్లల కరాటే కోచ్‌లైన వెంకటేష్, శ్రీనివాస్ ,స్కూల్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకోవాలి

### టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

**నర్సా పూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకోవడం ద్వారనే రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను నిలుపు కోగలుగుతామని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. బుదవారం నర్సాపూర్‌లోని ఎల్లంకీ డిగ్రీ కళాశాలలో జరిగిన మండల మహసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను పరిష్కారం పై దృష్టి సారించాలన్నారు. పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని కోరారు. తొమ్మిది సంవత్సరాలల్లో ప్రమోషన్స్ లేవని ఆరు సంవత్సరాలుగా బదిలీలులేవని, పర్యవేక్షణ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. గురుకుల పాఠశాలలను ఒకె డైరక్టరేట్ పరిధిలోకి తీసుకురావాలని, మోడల్ స్కూల్ ,కెజిబివి పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెనిఫెస్టోలో పేర్కొన్నవిదంగా సిపిఎస్ ను రద్దు చేయాలన్నారు. 317 జివోలో స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, పాఠశాలల్లో స్వావేంజర్‌లను నియమించాలని, పదోన్నతులకు అడ్డంకిగా ఉన్న టిఈటి సమస్యను పరిష్కరించాలన్న తదితర డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి పద్మారావు, జిల్లా కార్యదర్శి రవి, శ్రీజ్యోతి, రాష్ట్ర కార్యదర్శి విశాలాక్షి, ఆఫ్షాశాహిన్, మండల కార్యదర్శి నాగూల్ మీరా, శివశంకర్, గంగాధర్, శ్రీనివాస్, కనకరాజు, శ్రీరామ్మూర్తినాయుడు, జయమ్మ, చంద్రమణి, సుహాసిని, జబీనా సుల్తానా, వినోద, రుక్మిణి, కవిత, వసంతరాణి, రమాజ్యోతి, భాగ్యలత, రజిత, విజయశ్రీ, విజయలక్ష్మి, రాజు, కెవిఆర్ నాయుడు, రమేశ్‌రాజు, అప్పలనాయుడు, వసురామ్, బాస్కర్, కళారాములు, శ్రీహరి, రాంబాబు,. శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## మునిపల్లిలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

**మునిపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మునిపల్లితో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. మండల కేంద్రమైన మునిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈఇ మండల ప్రత్యేక అధికారి రామచారి పాల్గొని గ్రామస్థులతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై సమీక్షించి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మండలంలోని అంతారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ తెన్మోలి పాల్గొని గ్రామంలోని సమస్యలపై ప్రజలతో చర్చించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, నరేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముస్లాపూర్ 161 జాతీయ రహదారి పక్కలో ఉన్న చెరువులో ఓ యువకుడు ఆనుమానాస్పదస్థితిలో మృతదేహం లభ్యం అయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... బుధవారం సాయంత్రం ముస్లాపూర్ పాలకొండ చెరువు నీటిలో గ్రామానికి చెందిన రమేష్ (29) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గుర్తించామన్నారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త):** శ్రీ శ్రీశైలబ్రరాంబికసమేత మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం శివస్వాములు బుదవారం శ్రీశైల పుణ్యక్షేత్రానికి పాదయాత్రగ బయలు దేరారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామం నుంచి పాదయాత్రగా బయలు దేరినట్లు గురుస్వామి కమ్మరి భూపాలచారి తెలిపారు. శివ మాలలు దరించిన స్వాములు దాదాపు 386మంది వచ్చినట్లు ఆయన తెలిపారు. శివసామస్మరణతో స్వాములను గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై శ్రీశైల పుణ్యక్షేత్రనికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కొండి యాదయ్య, రామకృష్ణ, అంజి, నర్సింహులు, హారీష్, బుగ్గయ్య, శివ భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించాలి

**మర్పల్లి పిబ్రవరి 7 ప్రభాతవార్త :** బిజెపి పల్లెకు పోదాం కార్యక్రమం లో భాగంగా బుదవారం నాడు మండలంలోని దమస్తాపూర్ గ్రామం లో బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి పర్యటించారు. బిజెపి నాయ కులు గ్రామ ప్రజలతో కలసి గ్రామంలో తిరగి గ్రామ సమస్యలను, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సరైన మురుగు కార్వలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై పారుతుందని ప్రజలు అవేదన వ్యక్తంచేశారు. పాఠశాలకు కాంపౌండ్ వాలు లేకపోవడంతో మద్యం తాగి కాలిసీసాలు తరగతి గదుల్లో వేస్తున్నరని మగురు దోడ్లు లేకపోవడంతో పాత తరగతి గదులను టాలేట్లకు వాడుకుంటున్నారని ప్రజలు తెలిపారు. తరగతి గదులు లేక ఒకే తరగతి గదిలో మూడు తరగతుల విద్యార్తులకుతరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామంలో నెలకోన్న సమస్యలను పాఠశాల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కంఇంచాలని మాధవరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు మల్లేష్‌యాదవ్, రామేశ్వర్, రగుపతి, నరసిహారెడ్డి లక్కిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ

**ధారూర్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** ధారూర్ పోలిస్‌స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బుధవారం వేగుగోపాల్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన బషీరాబాద్ మండలంలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు. జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసుల సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ సంత్‌కుమార్ పరిగి పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

## మెలకువలు పాటించి అధిక దిగుబడులు పొందాలి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** పంటసాగులో రైతన్నలు మెలకువలు పాటించి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవ సాయాధికారిణి అరుణకుమారి అన్నారు. రసాయనాలపై పూర్తిగా ఆధారపడకుండా సేంద్రియ ఎరువులను వినియోగిస్తే అన్నదాతలకు మేలు జరుగుతుందని ఆమె వివరించారు. బుధవారం ఆమనగల్లు మండలం విఠాయిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో వరి, వేరుసెనగ పంటలను పరిశీలించారు. సమీపంలో వరినాట్లు వేస్తున్న వద్దకు వెళ్ళి పలు సలహాలు, సూచనలు అందజేశారు. వరిపంటలో కొసలు తుంచి నాటడం వల్ల కాండం తొలుచు పురుగు గుడ్లు నివారిం చవచ్చని సూచించారు. కొసలు తుంచడం మూలంగా కాండం తొలుచుపురుగు ఆశించిన మేర సమస్యను నివారించవచ్చని, సాగులో ఎటువంటి సమస్యలు ఎదురైన పంట అధిక దిగుబడులకు అవలం భించవలసిన సలహాలు, సూచనలు వ్యవసాయాధికారుల ద్వారా అరుణకుమారి తెలిపారు. ఏఈఓ మీనాక్షి, రైతులు నారమని పార్వతమ్మ, జంగమ్మ, లక్ష్మి, యాదమ్మ ఉన్నారు.

## 25న సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**ఆమనగల్లు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఆమనగల్లు మండల కేంద్రం లో ఫిబ్రవరి 25న ఘనంగా నిర్వహించబోతున్నట్లు పలు గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో వివిధ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. సంత్ సేవాలాల్ జయంతి రోజున భారీ ఉత్సవాల నిర్వహణ చేపట్టాలన్నారు. నియోజకవర్గంలోని అన్నిమండలాల నుండి గిరిజనులను ఆహ్వానించి ర్యాలీతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. గిరిజనుల అభివృద్ధి, ఉనికి కోసం సంత్ సేవాలాల్ చేసిన సేవలు మరవలేమని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్థానికంగా నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీతో ఊరేగింపు కార్యక్రమం చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో దశరథ్‌నాయక్, పత్యానాయక్, రవిందర్‌నాయక్, శంకర్‌నాయక్, సురేశ్‌నాయక్, శంకర్‌నాయక్, మల్లేశ్‌నాయక్, కృష్ణనాయక్, పాండు నాయక్, నరేశ్‌నాయక్, రాములునాయక్, పురుషోత్తంనాయక్, భాస్కర్, రాజేశ్, ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**ఆమనగల్లు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమంపాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం జరిగింది. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవ హ రించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీటీడీ ఈఓగా శిరీష, ఏటిడీఓగా ప్రీతి, ప్రధానోపాధ్యాయులుగా శివాని వ్యవహరించి స్వయం పాలనను పర్యవేక్షించారు. ఉదయమే అందమైన వస్త్రాలతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులు రాంచంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరిస్తా

### మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సా పూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మున్సిపాలిటీపరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, కమిషనర్ వెంకట్‌గోపాల్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 1, 11, 12, 14, 15 వార్డుల్లో పర్యటించారు. అంతేగాక వారు బస్తీ దవఖానాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేయడం జరిగింది. 1వ వార్డులో జరుగుతున్న అంతర్గత మురికి కాలువల నిర్మాణ పనులను వారు పరిశీలించారు. 14, 15వ వార్డుల్లో వారు పర్యటించి ప్రజల నుండి ఏమేమి సమస్యలున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం 11, 12 వార్డులలో బస్తీ దవఖానా ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, కమీషనర్ వెంకట్‌గోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఏమైనా సమస్యలుంటే వెంటనే



పలు వార్డుల్లో పర్యటించి పనులను పరిశీలిస్తున్న అశోక్‌గౌడ్, కమిషనర్ వెంకట్ గోపాల్ తదితరులు

పరిష్కరిస్తానన్నారు. నర్సాపూర్‌లో బస్తీ దవఖానా ఏర్పాటుకు స్థల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, మున్సిపల్ కౌన్సిలర్లు పంబళ్ల రాంచందర్, కుమ్మరి లక్ష్మినాగేశ్, తంగేడుపల్లి సరితాఆంజనేయులుగౌడ్, పంబళ్ల లలితబిక్షపతి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, నాగేశ్, ఆంజనేయులుగౌడ్, అహ్మద్, బాబ్‌బాయ్, వహీద్, పరశురామ్, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

**చేర్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఎస్సై దామోదర్, మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కవిత వాహన దారులకు అవగాహన కల్పించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం వాహనాదారులకు రోడ్డు నిబంధనల గురించి తెలియజేశారు. ద్విచక్రవాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ఇరువైపుల ఏర్పాటు చేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. రాంగ్‌రూట్లో వాహనం నడపొద్దని, పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కు చేసుకోవాలని తెలిపారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తే జరిమానతోపాటు చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఎస్సై నవీన్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ నరేందర్ పాల్గొన్నారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి...**

**చేర్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై దామోదర్ తెలిపారు. బుధవారం చేర్యాల మండలం గుర్జకుంట జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని విద్యార్థిని, విద్యార్థు లకు సైబర్ నేరాలపై ఎస్సై అవగాహన కల్పించారు. మనిషి మనుగడ టెక్నాలజీతో ముడిపడి ఉందని, గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దన్నారు. ఆఫర్లు ఉన్నాయి గిఫ్టు వస్తాయని ఎన్నో రకా లుగా మోసం చేస్తుంటారని వాటిని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అధ్యాపకులు చేర్యాల ఏఎస్ఐ నవీన్‌కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రమాబాయి అంబేద్కర్‌కు ఘన నివాళులు



రమాబాయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**చేర్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలను జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్ట రాజు, రిటైర్డ్ ఉద్యోగస్థులు పుట్టయాదయ్య, బుట్టి బాలయ్య, యూత్ నియోజక వర్గ ఇన్‌చార్జీ భాస్కర్, పుట్ట ఐలయ్య, మంగ యాదగిరి, అనమల శేఖర్ కల్లాటి రాజేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డిలో...**



రమాబాయిఅంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న సంఘాల నాయకులు

**సంగారెడ్డి మున్సి పాలిటి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రమాబాయి అంబే ద్కర్ జయంతి వేడుకలను బుధవారం సంగారెడ్డిలోని ఎన్స్ పెక్షన్ బంగ్లా లో బిసి, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్ర మానికి జాతీయ బిసి సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమ కారుడు బీరయ్యయాదవ్ ముఖ్య అతిథిగా హాజరై రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రమాబాయి చేసిన త్యాగాలను ఈ సందర్భంగా బీరయ్య యదవ్ కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ సేవ సమితి రాష్ట్రఅధ్యక్షులు కొండాపురం జగన్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబాలా దుర్గా ప్రసాద్, దళిత సంఘం నాయకులు నాగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల, మల్లేష్‌యాదవ్, బస్వరాజ్, మోహన్ రాజు, పురు షోత్తం, విద్యార్థినాయకుడు అఖిల్, అంజద్, రాములు పాల్గొన్నారు.

రూట్‌సర్వే చేస్తున్న ఆర్టీసి డిపో మేనేజర్

## ఆర్టీసీ బస్సు ఏర్పాటుకు రూట్ సర్వే



ఆర్టీసి బస్సులను నడిపించేందుకు సర్వే చేస్తున్న ఖేడ్ ఆర్టీసి డిఎం

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచనల మేరకు నారాయణఖేడ్ ఆర్టీసి డిపో మేనేజర్ మల్లేషయ్య బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో రూట్ సర్వేనిర్వహించారు. మండలంలోని ఔదత్‌పూర్, గోదుగామా, కారముంగి, మోర్గి మోడల్ స్కూల్ వరకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించేందుకు బస్సులను నడిపేందుకు డిఎం మల్లేషయ్య ప్రత్యక్షంగా పరిశీలించి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సంతోష్, అనిల్ పాటిల్, గుండూరావు, పాండు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దచెల్మెడ పాఠశాలలో స్వయంపాలన

**మునిపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దచెల్మెడ గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థు లకు పాఠాలు బోధించడం, విద్యార్థులకు క్రమశిక్షణపై అవగాహన కల్పించ డం ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయులుగా ఎస్.అఖిల్, డిఈఓగా బి. ప్రణయ్,ఎంఈఓగా బి.శ్రావణ్, సిహెచ్‌గా ఎం.స్టీవెన్, సిఆర్‌పిగా శ్రీకాంత్, ఉపాధ్యాయులుగా ఎన్ రేణుక, బి సింధు, ఈ సుప్రియ, ఎన్ వర్షిత, సందీప్, అమర్‌లు బాధ్యతలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎం సాయిబాబా, ఉపాధ్యాయులు ఎస్ అజయ్‌కుమార్, యం కష్టయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

# ఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.26 కోట్లు

## ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** నారాయణఖేడ్‌నియోజకవర్గ అభివృద్ధికి రూ.26 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో ఎమ్మెల్యే స్వగృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్‌డీఎఫ్‌కింద రూ.10 కోట్లతో ప్రతిపాదనలు పంపగా, జిల్లా కలెక్టరు గ్రాంటు కింద రూ.15.5 కోట్లతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద నిధులు మంజూరయ్యాయన్నారు. నారాయణ ఖేడ్ నియోజక వర్గం వెనుకబడి ఉన్నందున పరి శ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంతర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం లో 50 నుంచి 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉన్నట్లయితే పరిశ్రమలు ఏర్పాటు చేసుకు నేందుకు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. నారాయణఖేడ్ నియో జకవర్గంలో నలభై అంగన్‌వాడీ భవనాల నిర్మాణా నికి ప్రతిపాదనలు పంపగా త్వరలో ఒక్కో భవనా నికి రూ.8 లక్షల చొప్పున ప్రతిపాదనలు రాను న్నట్లు తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధికి మం జూరైనపనులను పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే ప్రారంభించేలా చూస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయా పథకాల పేరుతో ప్రజ లకు మోసం చేశారేతప్ప అభివృద్ధి మాత్రం చేయ లేదన్నారు. దళితులకు దళితబంధు, గృహలక్ష్మి పథకం కింద గ్రామాల్లో ప్రచారంచేసి బడ్జెట్ లేకున్నా పథకాలు మంజూరు చేస్తామని చెప్పి ఓట్లు దండు కున్న ఘనత భారాస నాయకులదే అన్నారు. సోని యమ్మ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ ల్లో ఇప్పటికే రెండు పథకాలు అమలు చేశామని అన్నారు. మిగతావి రెండు పథకాలు త్వరలో అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు అర్హులైన లబ్ధిదారులకు సొంత స్థలంఉంటే గుర్తించి వారికి ప్రభుత్వం రూ.ఐదు లక్షలు మంజూరు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై భారస మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్‌ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుం ద న్నారు. తెరాస నాయకులు పది సంవత్సరాల నుంచి ప్రజలకు మాయమాటలు చెప్పి జిమ్మిక్కు లు చేశారే తప్ప అభివృద్ధి చేయలేదని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్ర శేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజిరెడ్డి, ఎ.మల్లేశం, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, కిషన్ రాథోడ్, బ్రాహ్మనందరెడ్డి, డిగంబర్‌రెడ్డి, అమృత్, రాధాకిషన్, ఎంపీపీ తనయులు రమేష్‌చౌహన్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల పి.సంజీవరెడ్డి



కద్పల్‌లో పర్యటించిన స్పెషల్ ఆఫీసర్

## గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచుకుంటే ఆరోగ్యాలు బాగుంటాయి

### ప్రత్యేక అధికారి, ఎంపిడివో సుజాత

**సిర్గాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండలంలోని కద్పల్ గ్రామాన్ని బుధవారం ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ సుజాత ప్రత్యేకంగా పరిశీలించారు. గ్రామంలోని ఆయా వీధులను అధికారులు, నాయకులు, తాజీ మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె పరిశీలించారు. పారిశుధ్యపనులపై ప్రత్యేక అధికారి గ్రామస్థులతో పరిశీలించారు. గ్రామాభివృద్దికి గ్రామస్థులు సహకరించాలని కోరారు.గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచుకుంటే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయన్నారు.

## వనంపల్లిలో ప్రత్యేక శానిటేషన్



వనంపల్లి గ్రామాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

**ఝరాసంగం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండలంలోని వనంపల్లి గ్రామం లో బుధవారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మయ్య పంచాయితీ కార్యదర్శి గీతాంజలి, గ్రామస్థులతో కిలసి గ్రామంలోని వీధులను పరిశీలించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రత్యేక అధికారి ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో వివిధ అంశాలపై చర్చించారు. పారిశుధ్యం, తాగునీరు , అంతర్గత దారులు తదితర అంశాలపై గ్రామస్థులతో చర్చించారు. గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, ప్లాస్టిక్ రహిత గ్రామంలో తయరు చేసుకునేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని ప్రత్యే అధికారి సూచించారు.

## సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

**పాపన్నపేట, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** సేవాలాల్ మహారాజన జయంతిని పురస్కరించుకుని ఈ నెల 15వ తారీఖున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని అర్కెల ఎంపిటిసి సభ్యురాలు మౌనిక రాజు రాథోడ్ అన్నారు. బుధవారం ఎంపిటిసి సభ్యురాలు మౌనిక నాయక్ మాట్లాడుతూ భారత దేశంలో15 కోట్ల మంది గిరిజనులు ఉన్నారని, గిరిజనుల ఆరాధ్యదైవం అయిన సేవాలాల్ మహారాజ్ జయంతికికి సెలవు రోజుగా ప్రకటిస్తే ఉద్యోగులు తమ స్వగ్రామాలకు చేరుకుని గ్రామస్థులతో, కుటుంబ సభ్యులతో కలిసి జయంతి ఉత్సవాలు జరుపుకునే అవకాశం ఉంటుందని, అందుకు సెలవు దినంగా ప్రకటించాలని మౌనిన నాయక్ వినతి చేశారు.

## రోడ్డు నిబంధనలు పాటిద్దాం.. ప్రమాదాలకు దూరంగా ఉందాం

### -సిఐ రేణుకరెడ్డి



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న సిఐ రేణుకరెడ్డి

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటిస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉండదని సిఐ రేణుకరెడ్డి అన్నారు. బుధ వారం అల్లాదుర్గం బస్టాండ్‌లో నిర్వహించిన రోడ్డు భద్రత కార్యక్రమంలో సిఐ పాల్గొని వాహన చోదకులకు పలు సూచనలు చేశారు. వాహన చోదకులు విధి గా లైసెన్సులు కలిగి ఉండాలని, వాహనాల పత్రాలు అందుబాటులో ఉంచు కోవా లన్నారు. కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. జాతీయ రహదారులపై నిర్ణీత వేగానికి అనుగుణంగా వాహనాలను తోలాలన్నారు. మధ్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు.పరిమితికిమించి వాహనాల్లో ప్రయాణించ వద్దన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ దేవిదాస్, వాహనదారులు పాల్గొన్నారు.

## చౌటకూరులో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

**చౌటకూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరుతో పాటు ఆయా గ్రామాల్లో బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. చౌటకూరులో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, తహసీల్దార్ ఈశ్వర్ రాణి పాల్గొని గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలో దోమల నివారణకు బ్లీచింగన పౌడర్ చల్లి, దోమల మందును పిచికారి చేయాలని సూచించారు. ప్రతి నిత్యం పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సందీప్ గౌడ్, ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ అనురాధ, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి, తహసీల్దార్ ఈశ్వర్‌రాణి



టేకూర్‌లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్న అధికారులు

## టేకూర్‌లో శానిటేషన్ డ్రైవ్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బుధవారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయితీ కార్యదర్శులు గ్రామస్థు లతో కలిసి గ్రామాల్లోని వీధులను పరిశీలించి గ్రామాల్లో నెలకొన్న సమస్య లను పరిశీలించారు. ఈ సందర్భంగ ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా ఎవరికి వారు తమ వంతు సహకరించాలని సూచిం చారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు చొరవ తీసుకోవాలని అధికారులు సూచించారు. తడి, పొడి చెత్తను వేరువేరుగా అందించాలని అవగాహన కల్పించారు. టేకూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అదికారి, తహసీల్దార్ భాను కిరణ్, పంచాయితీ కార్యదర్శి ఇంద్రజ, గ్రామస్థులు పాల్గొన్నారు.

**రాంపూర్‌లో...**



రాంపూర్‌లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న అధికారులు, పాలకులు

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** మండలంలో బుధవారం శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈనెల 25వ తేదీవరకు కొనసాగే ప్రత్యేక డ్రైవ్ బుధవారం ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో కొనాసాగను న్నట్లు ఎంపిడిఓ శంకర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ, తీగు నీటి ఎద్దడి రాకుండా, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ఏర్పాటు చేసుకోవడం, గ్రామాల్లో అభివృద్ధి పనులపై నిర్వహించిన గ్రామ సభలో చర్చించుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామస్థులు, పాలకులు పర్యటించి సమస్యలు పరిశీలించారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో ఎంపిడిఓ శంకరనపంచాయతీ కార్యదర్శి తుకా రాం, గ్రామ నాయకులు శేషారెడ్డి, బలరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**ఔదత్‌పూర్‌లో...**

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉం డేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చు కునేందుకు తీసుకోవాల్సిన చొరవలపై సమీక్షించుకున్నారు. మండలంలోని ఔదత్‌పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గ్రామంలోని వీదులను పరిశీలించారు. గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సభల్లో చర్చించారు. అధికారులను గ్రామస్థులు ఈ సందర్భంగా శాలువా, పూలమాలలతో సన్మానించారు.

## బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

**గజ్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఈదుగాని శివులు అన్నారు. బుధవారం ఆయన మాట్లా డుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బరితెగించి మాట్లాడుతున్నారని, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకునిగా ఉన్న నువ్వు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉస్మానియా ముందు ఎన్నో ఆంక్షలు పెట్టి విద్యార్థులను నానా అవస్థలకు గురిచేస్తే నోరు మెదపలేదన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో బాల్క సుమన్ చేసిన అవినీతిపై ఊరువాడా కోడై కూస్తుం దన్నారు. ప్రజలు మిమ్మల్ని ఓడించినా అధికార మదం తగ్గకుండా చెప్పులు చూపిస్తూ సిఎం రేవంత్‌రెడ్డిపై సంస్కారహీనంగా మాట్లాడడం సిగ్గుచేట న్నారు. దళిత జాతికే కళంకం తెచ్చే విధంగా మీడియా ముందు చెప్పులు చూపించిన మిమ్మల్ని జనం తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు.

## చౌటకూరులో క్షేత్ర దినోత్సవం

**చౌటకూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రైతు బి మాణిక్ రెడ్డికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో బుధవారం ఏరువాక కేంద్రం ఆధ్వర్యం లో, వ్యవసాయ శాఖ ప్రోత్సాహంతో వ్యవసాయ పరిశోధన కేంద్రం నత్త నాయిపల్లి శాస్త్రవేత్త డాక్టర్ శోభారాణి సమక్షంలో క్షేత్ర దినోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ జనుము పంటతో రైతులకు కలిగే ప్రయోజనాలపై వివరించారు. భూమి సారవంతం గా ఉండటంతోపాటు గడ్డి కలుపు ఎక్కువగా రాకుండా జనుము పంట నివా రిస్తుందన్నారు. వరి, ఉలిల, పత్తి (అధిక సంద్రాతతో) సాగులో తీసుకోవా ల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏడిఏ కె అరుణ, మండల వ్యవసాయ అధికారి చైతన్య, ఏఈఓ దత్తు, కే సరిత, శాస్త్రవేత్త రాజశేఖర్, శ్రీకాంత్, పి లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.



చౌటకూరులో క్షేత్ర దినోత్సవంను జరుపుకుంటున్న దృశ్యం

## తొలిమారు వడ్డికి చేరుకున్న పాత పంటల జాతర

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడిఎస్) ఆధ్వర్యంలో 23 సంవత్సరాలుగా మండలంలో కొనసాగుతున్న పాత పంటల జాతర వడ్డి గ్రామానికి తొలిమారు చేరుకుంది. పాత పంటల జాతరను పురస్కరించుకుని అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లను గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పం టల విత్తనాలతోగల ఎడ్లబండ్లకు పూజలు నిర్వహించి పాటలు ఆలపిస్తూ కోలాటలు ఆడుతూ నృత్యాలు చేస్తూ జాతరను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర కో-ఆర్డినేటర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులు వినయోగించి పంటలు పండిస్తే రైతులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు ప్రజల ఆరోగ్యం బాగుంటుందన్నారు. గ్రామంలో పాత పంటల జాతరను నిర్వహించడం పట్ల గ్రామ రైతులు దశరథ్, మాటూర్ శంకర్ ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీనివాస్ నగర్‌లో బస్తీ దర్శన్..పాల్గొన్న కార్పొరేటర్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధి లోని శ్రీనివాస్‌నగర్ కాలనీ 4,7వ బ్లాక్‌లలో బుధవారం బస్తీదర్శన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాల్గొని ఆయా బ్లాక్‌లలో పర్యటించి సమస్యలను ప్రజల నుంచి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ ఇటీవలే నూతన పైప్‌లైన్ వేసి డ్రైనేజి సమస్యను తొలగించినట్లు పేర్కొన్నారు. కాలనీలో సిసి రోడ్లు నిర్మించాలని ప్రజలు సూచించారని, త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభించి ప్రజల సమస్యలను పరిష్కరించనున్నట్లు పుష్పనగేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అలీ బాబా, హబీబ్, అబ్దుల్, గఫార్, ఎర్రమల్లి, మల్లికార్జున్, ఖాజా, మహేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతికి దేశవ్యాప్త సెలవు ప్రకటించాలి

### -ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు

**పుల్కల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని ఉమ్మడి మెదక్‌జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం జైపాల్ నాయక్ మాట్లాడుతూ భారత దేశంలోని 29 రాష్ట్రాల్లో 15 కోట్ల మంది బంజారా గిరిజనులు ఉన్నారని, గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఈ నెల 15న జరుపుకోనున్నందున ఆ రోజు దేశ వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని పురష్కరించుకుని తండాల్లోని భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహిస్తారని, అందుకు ఆ రోజున రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సెలవు ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు.

## 71 మంది విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రామచంద్రాపురం మండలంలోని వెలిమెల తెలంగాణ మోడల్ కళాశాలలో చదువుతున్న 71 మంది ఇంటర్మీడి యట్ విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికిగాను కొండాపూర్ బ్రాంచ్‌కు చెందిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో మలబార్ గోల్డ్ ఛారిటబుల్ ట్రస్ట్ మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఏ రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ ఛారిటబుల్ ట్రస్ట్ స్కాలర్‌షిప్‌లు ప్రకటించడం సంతోషకరంగా ఉంద న్నారు. విద్యార్థులు రూ. 6 లక్షల వరకు స్కాలర్‌షిప్‌లు అందుకోనున్నాన న్నారు. విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లో స్కాలర్‌షిప్‌లు క్రెడిట్ అవుతాయ న్నారు.

## ఖాజాపూర్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**సిర్గాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండలంలోని ఖాజాపూర్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుపు ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి, మధ్యాహ్న భోజనం అందిస్తు తీరుపై ఆరా తీశారు. తరగతి గదుల్లో విద్యార్థులను వారికి అందుతున్న విద్యాభాస్యంపై ఆరా తీశారు. బోధన సామర్థ్యాలు పెంచాలని ఉపాధ్యా యులు శ్రీకాంత్‌రెడ్డికి సూచించారు.

## సిఐగా బాధ్యతలు స్వీకరించిన బాలస్వామి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** సదాశివపేట సిఐగా ఎం.బాలస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు సిఐగా విధులు నిర్వ హించిన నవీన్‌కుమార్ బదిలీ కాగా వికారాబాద్ సీసిఎస్‌లో పనిచేస్తున్న ఎం బాలస్వామిని సదాశివపేటకు బదిలీ చేయగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ బాలస్వామి మాట్లాడుతూ అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధ్యతలు స్వీకరించిన బాలస్వామిని సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## సర్పంచ్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నేతలు



ఈదులపల్లిలో సర్పంచ్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**ఝరాసంగం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండలంలోని ఈదుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బస్వారాజ్ పాటిల్‌ను బుధవారం బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు రాచయ్యస్వామి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాచయ్యస్వామి మాట్లాడుతూ బస్వరాజ్ పాటిల్ గ్రామానికి అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో తాజీ మాజీ ఉప సర్పంచ్ ఏసయ్య వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి అశోక్ కుమార్, హనుమంత్‌రెడ్డి, నాగేష్ పాటిల్, రేవణ సిద్దేశ్వర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలూ అవసరం: ఎమ్మెల్యే



ఎమ్మెల్యే సంజీవరెడ్డిని సన్మానిస్తున్న రమేష్‌చౌహాన్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** విద్యతోపాటు క్రీడలూ ఎంతో ముఖ్య మని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధ వారం నారాయణఖేడ్ తహశీల్ గ్రౌండ్‌లో నిర్వహించిన 285వ సేవాలాల్ జయంతి వేడుకల సందర్భంగా క్రికెట్ టోర్నీమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యతోపాటు వ్యాయమం చేస్తే ఆరో గ్యం బాగుంటుందన్నారు. ప్రతినిత్యం వ్యాయమంతోపాటు క్రీడాలు ఆడాలని చెప్పారు. మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. అనంతరం ఆయన క్రీడకారులతో పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, పి.సుధాకర్ రెడ్డి, కె.భోజిరెడ్డి, లక్ష్మన్‌నాయక్, కిషన్‌నాయక్, గోవింద్‌నాయక్, బంజారా సేవాలాల్ రాష్ట్ర నాయకులు రమేష్‌చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

## 9న కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

**పాపన్నపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న సబ్ జూనియర్, బాల బాలికల జిల్లా జట్టును మండలంలోని యుసూఫ్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపిక చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు మదుసూదన్‌రెడ్డి , ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి పి.రవి తెలిపారు. ఈ నెల 16వ తేదీన నుంచి 19వ తేదీ వరకు సూర్యాపేటల జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేందుకు క్రీడాకారులను ఎంపిక చేయనున్నారు. రాష్ట్ర స్థాయిలో పోటీలలో ప్రతిభ చాటిన క్రీడాకారులను బీహార్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొం టారన్నారు. క్రీడాకారులు 16 సంవత్సరాల లోపు ఉండి 55 కిలోల బరువు ఉండాలన్నారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు తమ ఒరిజినల్ బోనా ఫయిడ్, ఆదార్‌కార్డు, 2 ఫోటోలు తీసుకువాలని సూచించారు.